# పొలాల్లో రైతులు బిజీ

వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. తొలకరి జల్లుకు ముందుగా దుక్కులు దున్నడం, సేంద్రియ ఎరువులు సిద్ధం చేసు కోవడం తదితర పనుల్లో బిజీగా ఉన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 11 జూన్ 2025 పేజీలు : 10




## చేపపిల్లల పంపిణీపై కసరత్తు చేయని

# సర్కార్

ఇప్పటికే టెండర్లు పూర్తి కావాల్సి ఉంది

చేపపిల్లల పంపిణీపై నివేదిక కోరని సర్కార్

ఆలస్యమైతే చేపల ఎదుగుదల

ఉండదంటున్న మత్స్యకారులు

13

# చిల్లర దందాలకు పాల్పడే వ్యక్తి మందుల సామేల్ కాదు

2







# మరమ్మతును పట్టించుకోని ప్రభుత్వం

మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా 10.39 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ కాల్వ పరిధిలో నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, ఏపీలోని కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి. నాగార్జునసాగర్ 0 కి.మీ నుంచి ఎడమకాల్వ పొడవు 179 కి.మీ వరకు విస్తరించి ఉంది. ఈ కాల్వపైన మేజర్లు, మైనర్లు ద్వారా పొలాలకు నీరందుతుంది. లక్షల ఎకరాలకు నీరందించే ఈ కాల్వ మరమ్మతుల విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతోంది. సూర్యాపేట జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వారి సొంత జిల్లాల పరిధిలో ఎడమకాల్వ మరమ్మతులకు - మిగతా2లో

# చిల్లర దందాలకు పాల్పడే వ్యక్తి మందుల సామేల్ కాదు







దళితునని ఓర్వలేక కొంతమంది కావాలని నాపై కుట్ర
చట్ట పరంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాలి
తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుల కుట్రలో భాగంగా నాపై కావాలనే వీడియోలు తీసి ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మండిపడ్డారు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారంపై మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. .దళిత ఎమ్మెల్యే అయిన నేను నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న నన్ను నాపై ప్రజల్లో పెరుగుతున్న ప్రజాధరణ ను చూసి ఓర్వలేక బ్లాక్ మెయిల్ చేయాలని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గత నలభై ఏళ్లుగా నా జీవితమే తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతా అభివృద్ధి కోసం మరియు తుంగతుర్తి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. అలాంటి నామీద ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నాపై తప్పుడు వీడియోలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి తుంగతుర్తి సింగిల్ విండో డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్,ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కొండరాజు, మంగళపల్లి నాగరాజు, కటకం సూరయ్య, వీరబోయిన రాములు, ముత్యాల వెంకన్న , మల్లెపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి తో అన్నదమ్ముల మధ్య, కుటుంబాల మధ్య వివాదం

రైతుల భూములకు రక్షణ కవచంగా భూభారతి
భూభారతి చట్టంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం
ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం
ఎమ్మెల్యే మందుల సామేల్



**తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతీ చట్టాన్ని తీసుకు వచ్చిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన ధరణి తో గ్రామాల్లో అన్నదమ్ముల మధ్య, కుటుంబాల మధ్య ఘర్షణలు జరిగాయని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు రైతు సంఘాలు అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకువచ్చిందన్నారు. భూభారతి చట్టం ద్వారా నూటికి నూరు శాతం భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, అధికార కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని అందుకే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి తుంగతుర్తి సింగిల్ విండో డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్,ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు,దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కొండరాజు, మంగళపల్లి నాగరాజు, కటకం సూరయ్య, వీరబోయిన ముత్యాల వెంకన్న , మల్లెపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి

**నాగారం జూన్ 10 ప్రజా జ్యోతి.** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని చేపట్టిందని తాహసిల్దార్ హరి కిషోర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ షఫీ జూనియర్ అసిస్టెంట్లు రేణుక శోభ సతీష్ కార్యదర్శి శివకుమార్ కారో భారి బుక్క అంజయ్య రెవెన్యూ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## గడువులోగా భవిత కేంద్రం పనులు పూర్తి చేయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జూన్ 10, (ప్రజాజ్యోతి):** భవిత కేంద్రం మరమత్తు పనులు గడులోగా పూర్తి చేయాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అధికారులనుఆదేశించారుమంగళవారంమిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. 4 లక్షల 30 వేల రూపాయల నిధులతో భవిత కేంద్రంలో టాయిలెట్స్,ఫ్లోరింగ్, ప్రహరీ గోడ నిర్మాణం, డోర్లు, కిటికీల ఏర్పాటు, కరెంటు ,కలరింగ్ తదితర పనులు చురుకుగా సాగుతున్నాయి. పనులను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈనెల 15లోగా పూర్తి చేయాలని కోరారు. భవిత కేంద్రం ప్రహరీ గోడ లోపలి వైపు పూర్తిగా ఎర్రమటితో చదును చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏఈ జగన్ తదితరులున్నారు.

## పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి

ఎంపీడీవో శేష కుమార్



**తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి):** పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి అని ఎంపీడీవో శేష కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెంలో అమ్మఒడి అంగన్వాడి బాట కార్యక్రమం పై పిల్లల తల్లులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ... ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను భవిష్యత్తు కోసం తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని పిల్లలు తీసుకోవాలని అన్నారు .ఈ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పిల్లలలో ఎదుగుదల వస్తుందని ,శారీరక ,మానసిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీజ ,ఉపాధ్యాయుడు వెంకట మల్లు ,పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ,అంగన్వాడి టీచర్ శారద ,ఆయాలు పుష్ప ,ఎలేంద్ర ,ఆశా కార్యకర్త కొమరమ్మ ,తల్లులు,ఎస్ హెచ్ జి మహిళలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో రైతులు బిజీ





-దుక్కులు దున్నడంలో నిమగ్నం

-మరో వారం,పది రోజుల్లో వేయనున్న విత్తనాలు

**నిడమనూరు, జూన్10(ప్రజాజ్యోతి):** వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. తొలకరి జల్లుకు ముందుగా దుక్కులు దున్నడం, సేంద్రియ ఎరువులు సిద్ధం చేసు కోవడం తదితర పనుల్లో బిజీగా ఉన్నారు. మరో వారం, పది రోజుల్లో విత్తనాలు విత్తనున్నారు. నిడమనూరు మండలంలో సాధారణంగా 60 వేల ఎకరాల పంటలు సాగవుతాయి. ఇందులో ప్రధానంగా వరి,పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తారు. -సేంద్రియ ఎరువులతో లాభాలు: సేంద్రియ ఎరువులతో అనేక లాభాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ముందు జాగ్రత్తలతోనే అధిక దిగుబడులు సాధించ వచ్చని చెబుతున్నారు. ముందుగా గతేడాది వేసిన పంటను తీసివేయాలి. లోతు తక్కువ ఎర్ర చక్క నేలల్లో, అడుగున గట్టిపొర ఉన్న నేలల్లో దుక్కి చేయాలి. మట్టి నమూనాల పరీక్ష అనంతరం ఫలితాల ఆధారంగా ఎరువులు వేయాలి. ఇనుప నాగలి లేదా ట్రాక్టర్లకు పెద్ద నాగలితో లోతు దుక్కి వేయాలి. దీనివల్ల భూమిలో గట్టిపొర పగిలి నేల గుల్లబారి వర్షపు నీరు ఇంకుతుంది. దీనివల్ల మెట్ట పంటలో 35-40 శాతం వరకు దిగుబడి పెరిగే ఆవ కాశాలున్నాయి. విత్తనం వేయడానికి ముందే ప్రధానంగా పశువులు, కోళ్ళు, గొర్రెలు, మేకల, వానపా ముల సేంద్రియ ఎరువులను వేస్తే విత్తనం బాగా మొలకెత్తి అధిక దిగుబడులు పొందవచ్చు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల పూడిక మట్టిని పొలాలకు వేయడంతో తరలించుకుంటే ఇందులో సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాస్, జింక్, బోరాన్, కాల్షియం, మెగ్నీషియం మొక్కలకు బలాన్ని ఇస్తాయి. -సిద్ధం చేసుకోవాలి:నిడమనూరు, ఏవో మునికృష్ణ మరో వారం పది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. తొలకరి వర్షాల కంటే ముందుగా పొలాలను సిద్ధం చేసుకోవాలి. భూమి సారాన్ని బట్టి పంటలను వేసుకుంటే దిగుబడులు పొందవచ్చు

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులకు పాలాభిషేకం

-సీఎం రేవంత్ రెడ్డి
మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి
ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
చిత్రపటానికి పాలాభిషేకం





**అనంతగిరి, జూన్, 10(ప్రజా జ్యోతి)** అనంతగిరి మండలం కేంద్రంలో మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల ముదిరాజ్ కులస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మరియు కుల పెద్దల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు కెప్టెన్ శ్రీ నల మాధ ఉత్తమ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో ముదిరాజ్ సంక్షేమశాఖ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు అని అన్నారు అదేవిధంగా బిసి,యస్సి, ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకోవడం వెనుకబడిన కులాలకు చేయడం ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రివర్యులు ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపారు. 6 గ్యారెంటీ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ జాతికి అన్ని విధాల అండగా ఉంటూ ముదిరాజుల అభ్యున్నతకు కృషి చేస్తున్న అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులకు మండల ముదిరాజ్ సంఘం తరఫునుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో అనంతగిరి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చాపల నాగేంద్ర, గాదె వీరనాగులు, కంటు విజయ్, గాదె వెంకన్న, కంటూ నాగేశ్వరరావు, కంటూ వేణు, జెర్రిపోతుల నాగేశ్వరరావు, చేపల వీరయ్య, లింగయ్య,బోయిన వెంకటేష్, చిదుముల నవీన్, గాదె వీరయ్య, గూడపురి పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్కూల లక్ష్మీనరసింహారెడ్డి మృతి బాధాకరం

లక్ష్మీ నరసింహారెడ్డి మృతి పెన్షనర్ల సంఘానికి తీరని లోటు



**కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** పెన్షనర్ ముస్కూల లక్ష్మీనరసింహారెడ్డి మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరసింహారెడ్డి మృతి పట్ల సంతాప సభను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదిగేందుకు అహర్నిశలు కృషి చేశారని రిటైర్మెంట్ అనంతరం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం తోటి పెన్షనర్లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, హనుమారెడ్డి, హమీద్ ఖాన్, అమృత రెడ్డి, జగన్మోహన్ రావు, విద్యాసాగర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం అందించాలి

పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి



**కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** శుచి శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా అందించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వాహణ తీరుతెన్నులను పరిసరాల పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణనిస్తూ ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే మెరుగుగా పరిశుభ్రత పైన రుచికరమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని పరిసరాలను పాఠశాల గదులు పాఠశాల ఆభరణం మరుగుదొడ్లు త్రాగునీటి నిర్వాహణ మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని ఆ దిశగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఉసుకుల రామారావు, జి రాజు, డి వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్ నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లు సిఆర్పిలు సీతారాం, సురేష్, శ్రీను ఏం ఐ ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం
ఇంటి ఇంటికి 5 వ రోజు బడిబాట ప్రచారం
ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య
కోదాడ బాయ్స్ హై స్కూల్ బడి బాట ప్రచారం






**కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు కోదాడ పట్టణం ముత్యాలమ్మ గుడి బజార్, పోలీస్ స్టేషన్ , ముస్లిం బజార్ లో 5 వ రోజు బడి బాట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఉచితంగా టెక్స్ బుక్స్ నోట్ బుక్స్ మధ్యాహ్న భోజనం వారానికి మూడు గుడ్లు రాగి జావ అందించడంతోపాటు, మెడికల్ చెకప్, చదువుతోపాటు సంస్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుంది. కంప్యూటర్, సాంకేతిక పరిజ్ఞానంతో, డిజిటల్ ఎ ఐ కృత్రిమ మేధా అనుసంధానంతో బోధన జరుగుతున్నదని తెలిపారు. 10 వ తరగతి ఫలితాలు లో 571 మార్కులతో తాళ్లూరి రేఖ శ్రీ జిల్లా టాపర్ గా ప్రతిభ కనబరిచి, 500 మార్కులు పైగా 7 గురు విద్యార్థులు సాధించినట్లు, ఎన్ ఎం ఎం ఎస్ మెరిట్ స్కాలర్షిప్ లు 3 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం గత 5 రోజుల నుండి కరపత్రం, ఫ్లెక్సీ తో ఇంటి ఇంటికి తిరుగుతూ తమ పాఠశాల లో ఉన్న వసతులు, సౌకర్యాలు, ఫోకస్ పెడుతున్న అంశాలను తల్లి తండ్రులు కు తెలియజేస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇ. శ్రీనివాస్ రెడ్డి, డి. లింగయ్య, కె. రామకృష్ణ, కె. పాండురంగ చారి, ఎస్. బ్రహ్మానందం, ఎం. జానకి రామ్, ఎం. చిన్నప్ప, కె. రవి, ఎన్. సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





- ఎం ఇ ఓ బాలాజీ నాయక్

**దామరచర్ల, జూన్ 10,( ప్రజాజ్యోతి ):** మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ కోరారు . దామరచర్ల లోని స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల పరిధిలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, పాఠశాలలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన పోషక భ్రమైనవాతావరణంలో విద్యార్థులకు అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులు సురక్షిత ప్రదేశాలలో నిలువ ఉంచాలని నూనె, ఇతర వంట దినుసులు తాజాగా నాణ్యంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాల ఆవరణలోమొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బండ వెంకట్ రెడ్డి, సైదా నాయక్, బాలు, డిఆర్పి గోవర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

పాఠశాలల్లో పారిశుద్ధ పనులు చేపట్టాలి
యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**చౌటుప్పల్, జూన్ 10 ( ప్రజా జ్యోతి ) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు సూచించారు. మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యలయంలో ఇందిరమ్మ ఇండ్లు ,ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులపైన ఆధానపు కలెక్టర్ భాస్కర్ రావు సమీక్ష నిర్వహించారు. ప్రారంభ, నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన చేసి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. గ్రామాల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను నిత్యం పరిశీలించి వివరాలను అందించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేపట్టలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ నాయక్, చౌటుప్పల్ ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్, సంస్థాన్ నారాయణపురం ఎంపీడీఓ ప్రమోద్ కుమార్ లు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

తహసిల్దార్ వాజిద్ అలీ




**కోదాడ టౌన్, జూన్ 10 ( ప్రజా జ్యోతి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే గ్రామ గ్రామాన భూభారతి రెవెన్యూ సదస్సులని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలు తెలుపుతూ 60 మంది రైతులు దరఖాస్తులు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తులనుపరిష్కరిస్తామన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సిరెడ్డి, నవరత్నం రెడ్డి, కుక్కడపు నాగరాజు, కుక్కలకు సైదులు ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి.





**నాగారం జూన్ 10 ప్రజా జ్యోతి.** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని చేపట్టిందని తాహసిల్దార్ హరి కిషోర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పస్త్రాల గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు పస్త్రాల భూభారతి రెవిన్యూ సదస్సులో మొత్తం వచ్చిన దరఖాస్తులు 190 వచ్చినాయి . ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ షఫీ సర్వేయర్ సాయి జూనియర్ అసిస్టెంట్లు రేణుక శోభ సతీష్ కార్యదర్శి శివకుమార్ కారో భారి బుక్క అంజయ్య రెవెన్యూ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల తోడ్పాటు తో మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి

**జిల్లాలో మూడు రకాల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు**

**– డిఆర్డీఓ పిడి వై.శేఖర్ రెడ్డి**





**మిర్యాలగూడ,జూన్ 10, ( ప్రజాజ్యోతి ):** జిల్లాలో మూడు రకాల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వై.శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సేర్ఫ్ కార్యాలయం లో విలేఖరులతో మాట్లాడుతూ కిషోర బాలికలు, 60ఏళ్ల పైబడ్డ వృద్ధులు, దివ్యాంగుల కొరకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కొత్తగా 36 పరస్పర సహకార సంఘాల ఏర్పాటు చేశామని వారికి జిల్లాలో 3 టీంలు శిక్షణ ఇస్తున్నార న్నారు. ఈ ఏడాది బ్యాంకు లింకేజ్ రుణాలు సుమారు రూ.1, 090కోట్లు, డీఆర్డీఓ నుండి రూ.144కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ఏడాది రూ.1,200 కోట్లు బ్యాంకు లింకేజ్ రుణాలు ఇచ్చామని వాటిలో68 శాతం వసూలు చేశామని, 32 శాతం వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత ఋణాలు చెల్లిస్తే కొత్త రుణాలు పొందే అవకాశం ఉంటుందని సంఘం సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. పరస్పర సహకార సంఘాల నూతన సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి ఆర్థిక సాధికారత సాధించాలని కోరారు. సంఘాలను బలోపేతం చేయాలని ఆయన సమావేశంలో ఎపిఎంలు కృష్ణమూర్తి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.


## జర్నలిస్ట్ కె ఎస్ ఆర్ అరెస్టు అక్రమమంటూ పాత్రికేయుల నిరసన




**మిర్యాలగూడ,జూన్ 10, ( ప్రజాజ్యోతి ):** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టు, ఏపీ లో సాక్షి కార్యాలయాలపై దాడికి నిరసనగా మంగళవారం మిర్యాలగూడలో సబ్ కలెక్టరేట్ ముందు మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కక్షపూరిత విధానాలను అవలంబిస్తూ సాక్షి జర్నలిస్టులపై అక్రమ కేసులుబనాయిస్తుందన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు పత్రిక మీడియా స్వేచ్ఛను హరిస్తూ జర్నలిస్టుల హక్కులనుకాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే కొమ్మినేని ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. సాక్షి కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్. మహ్మద్ అస్లాం. అయ్యూబ్, జంగా లక్ష్మణ్ యాదవ్, సునీల్, రామకృష్ణ. హరీష్, వస్కుల రవి. నల్లగ%శీ% తుల నాగభూషణం. శివకృష్ణ. ఖాజా నాజీముద్దీన్. కాతోజు నాగాచారి. రాచకొండ రమేష్. కందుల రాం ప్రసాద్, బాలాజీ రావు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారంకై భూభారతి రెవెన్యూ సదస్సులు

**తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**




**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంకై భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతూరు, గోస్కొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి దంతూరు సదస్సులో ఏడు గురు సమస్యలపై దరఖాస్తులు అందించగా గోస్కొండ గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు సభ కార్యక్రమాన్ని నిర్వహించగా అక్కడ మూడు దరఖాస్తులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి ఏఆర్ఐ సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గోరుగంటి రవీందర్ మకోళ్ల శ్రీనివాస్ సిద్ధగొని లింగస్వామి రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఇంటికలను నిజం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం

**బిమండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజీ**



**బి అడ్డగూడూర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోయించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలకు అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఇది మొదటి విడత కార్యక్రమం అని రెండో విడతలో అర్హులందరికీ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడికి ఇంటికలను నిజం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి గ్రామ పంచాయతీ ఇంచార్జి సెక్రెటరీ శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు ననుబోతు సమ్మయ్య, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దడిద వీరయ్య, అంబటి రామతార, ఎన్నార అంజయ్య, దడిద సోమయ్య, మైసయ్య, వీరయ్య, సుధాకర్ వెంకటయ్య గద్దగుటి రవి, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్




**నాంపల్లి, జూన్, 10(ప్రజా జ్యోతి):** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం నాంపల్లిలో సిపిఎం మండల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రైతు భరోసా విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని పంటలను సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాను వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి అందరికి జరుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలను పురుగుల మందులను అరికట్టాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నకిలీలను అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య, ఎల్లేష్.తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఫ్రీ స్కూల్ ఉండగా... ప్రైవేట్ పాఠశాలలెందుకు దండగా..!

**అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి**


**మిర్యాలగూడ, జూన్ 10, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత ఆద్వరంలో 'అమ్మ మాట అంగన్వాడి బాట 'కార్యక్రమం ప్రాజెక్టు పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీకే వేల రూపాయలు ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించిన అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే ప్రతి సేవను సద్వినియోగంచేసుకోవాలని వివరించారు అనంతరం సెక్టార్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పిల్లల యొక్క మేథో వికాసం 0-5 సంవత్సరాల వయసులోనే 95 శాతం డెవలప్మెంట్ జరుగుతుందని,ఆ సమయంలో పిల్లల మెదడుకు వత్తిడి కలగకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటుకు ధీటుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సప్లై చేయడం జరిగిందని ఆ మెటీరియల్ తో అంగన్వాడీ టీచర్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా పిల్లల మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలోచదువుతోపాటు చిన్నారులకు ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఆకుకూరలతో లేదా కూరగాయలతో కూడిన పప్పు వండి భోజనం ఇవ్వడంజరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం స్నాక్స్ మురుకులు అందించడంజరుగుతుందని దీంతో




పిల్లల ఆరోగ్య పోషణ స్థితి ఎంతో మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆలనా పాలన అమ్మను మరిపించేలా అంగన్వాడీ టీచర్, హెల్పర్ చూసుకుంటారన్నారు. పిల్లల మేధో వికాసానికి, సాంఘిక అభివృద్ధికి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు చేపిస్తూ ప్రతి నెల పిల్లల పోషణ స్థితిని అంచనా వేస్తూ వారి ఆరోగ్య స్థితి మెరుగు పడేలా పోషకాహారం అందించడంజరుగుతుందన్నారు. తల్లిదండ్రులు సేవలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ప్రతి పిల్లవాడిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని వివరించారు. తదుపరి అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లాలు నాయక్, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎఎల్ఎంఎస్సి సభ్యులు కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతిసిహెచ్. రామానుజమ్మ, అంగన్వాడీ హెల్పర్స్, గ్రామస్తులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.రి

# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**:ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి**



**వలిగొండ జూన్ 10(ప్రజాజ్యోతి న్యూస్)** పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మండలంలోని వివిధ గ్రామాలలోని పేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణి చెడి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా పేదలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని, ప్రస్తుతం పేదలకు సన్నబియ్యం పంపిణి, పేద విద్యార్థులకు 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు అయిందని, గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ప్రస్తుత మన ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు, మండలానికి 586 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని 500 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వెంటనే కాల్వలను అభివృద్ధి పరిచి త్వరలో సాగు నీరు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంతరెడ్డి పాలనలో నియోజక వర్గానికి 3500 ఇండ్లు మ్సన్జ్యూరు అయ్యాయని, ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని నీరు పేదలకు పంపిణి సీగేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఇండ్లు రానివారు సందేహ పడాల్సిన బాధ లేదని అర్హులైన ప్రతి వారికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం కూలిపోయే ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, వలిగొండ పిఎసిఎస్ ఛైర్మెన్ సురకంటి వెంకటరెడ్డి,నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, బాథరాజు బాల్ నర్సింహా, గుఱ్ఱం లక్మా రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, పబ్బు ఉపేందర్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాజేశ్వర్, వంగాలి అశోక్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం 14న జరిగే లోకాదాలతో వినియోగించుకోవాలి.

**మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి సబిత పిలుపు.**



**రామన్నపేట జూన్ 10 ప్రజా జ్యోతి.** రాజీమార్గమే రాజ మార్గం 14 -06-25 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష పిలుపునిచ్చారు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన కోఆర్డినేషన్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల మరియు ఫిర్యాదుదారు యొక్క సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజ మార్గమని ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు లోక్ ఆదళతను వినియోగించుకునే విధంగా కృషి చేయాలని కోరారు .ఈ కార్క్రమంలో రామన్నపేట మోత్కూరు అడ్డగూడూరు మల్లయ్య ,నాగరాజు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ జూన్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత, స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**గరిడేపల్లి,జూన్ 10(ప్రజా జ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో జరిగింది.స్థానిక ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు మహేష్ (36) గత కొన్ని సంవత్సరాల నుంచి కీతవారి గూడెం లోని హెచ్.పి పెట్రోల్ బంక్ లో పని చేస్తూ మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు.దీంతో పిల్లల చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ జీవితం పై విరక్తి చెంది ఉదయం 8 గంటల సమయంలో భార్య షాప్ వద్దకు వెళ్లి వచ్చేసరికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ంమృతుని భార్య గుండు సంధ్యావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఎన్నికల అనర్హత పిటీషన్ ను హైకోర్టు కొట్టివేత.

ఎర్రజెండా గెలుపును జీర్ణించుకోలేక కూనంనేనిపై తప్పుడు పిటిషన్.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి నందులాల్ అగర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.

సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ.




**రామన్నపేట జూన్ 10 ప్రజా జ్యోతి.** కొత్తగూడెం గడ్డపై తాడిత పీడిత జనాల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల,బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, మండల సహాయ కార్యదర్శి ఎర్ర.రమేష్ గౌడ్ ఆరోపించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేస్తూ రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఊట్కూరి నర్సింహ్మ. మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ:- కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నాడని ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీ లేని పోరాటం సాగించిన నీతి నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు యోధుడని, ఆవగింజంత కూడా అవినీతి మరక అంటని జననేత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫీడవిట్ పై వక్ర బుద్ధితో పిటీషన్ దాఖలు చేశారని ఆ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి నేడు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనహరత పిటీషన్ కొట్టి వేసిందని అన్నారు ఈ తీర్పు కమ్యూనిస్టుల నిబంధనకు నిజాయితీకి విలువలకు నిదర్శనమని అన్నారు ఇలాంటి తీర్పుతో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగే విధంగా ఉంటుందని అన్నారు తక్షణమే నందులాల్ అగర్వాల్ కుననేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు వీరమల్ల వెంకటయ్య, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమయ, పెండెం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతున్నది

**-సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం**




**హుజూర్ నగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** దేశంలో రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతున్నదనీ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు పహాల్గామ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ వైఫల్య కారణంగానే దాడి జరిగిందినేది స్పష్టంగా అర్థమవుతుంది. పహాల్గామ ఉగ్రదాడి జరుగుతుందని ఇంటిలిజెంట్ ద్వారా ప్రభుత్వానికి ముందే తెలుసు దాడి జరుగుతుందని 26న నరేంద్ర మోడీ పర్యటన రద్దు చేసుకున్నారు. దాడి జరుగుతుందని తెలిసి కూడా పర్యాటకులను ఎందుకు అనుమతించారు. దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది. పాకిస్తాన్ తో జరిగిన దాడులలో జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సింధు జలాలను పాకిస్థాన్ కు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం అనేది ఉల్లంఘన కిందికి వస్తుంది. సింధు జలాల నీళ్లు పాకిస్థాన్లోని పంజాబ్ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి అనుకూలం. ఉల్లంఘించడం మంచి పద్ధతి కాదు. భారతదేశం ఆర్థిక వ్యవస్థలో ఐదు స్థానంలో ఉంటే మోడీ ప్రభుత్వం నాలుగో స్థానంలో ఉందని గొప్పలు చెప్పుకుంటుంది. వాస్తవ అభివృద్ధి చూడాలే కానీ తలసరి ఆదాయం చూడకూడదు అన్నారు. నియంతృత్వం మత ఘర్షణలు సృష్టించవద్దు. కాల్పుల విరమణ సంబంధించింది కానీ అమెరికా అధ్యక్షుడు ప్రకటన చేయడం ఏమిటని ప్రశ్నించారు. భవిష్యత్తులో దేశ రక్షణ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో నియంతృత్వ పాలన జరుగుతుంది. కెసిఆర్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదు. సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీ. ఏది ఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీరు మారాలి. ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, షేక్ యాకూబ్, వి. సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం.శీను, రేపాకుల మురళీ, మాలోత్ బాలు నాయక్ లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యను పటిష్టపరచడం లో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలి

ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు, ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలి

మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి

ప్రతి పాఠశాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మండలాల ప్రత్యేక అధికారుల తో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్ష



**నల్గొండ జూన్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పాఠశాల విద్యను పటిష్టపరచడం లో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు, ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలని, అలాగే ప్రతి కేజీబీవీ, వారీగా విద్యార్థుల నమోదు వివరాలను సమర్పించాలన్నారు. మంగళవారం ఆమె ఉదయాదిత్య భవన్లో విద్యాశాఖ అధికారులతో పాటు, మండలాల ప్రత్యేక అధికారుల తో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షించారు. పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల నమోదు,టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాలు, మధ్యహన్న భోజనం,విద్యార్థుల యూనిఫామ్, భవిత కేంద్రాల సంసిద్ధత, మధ్యలో బడి మానేసేవారు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. 12 న పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా 12 ,13 న టీచర్లు, తల్లిదండ్రుల మెగా సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా చర్యలు చేపట్టాలని, పాఠశాల సెలవుల తర్వాత చాలా మంది బడి మానేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ తిరిగి బడిలో చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి పాఠశాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఎం ఈ వోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గుంతల్లో వెళ్లాల్సిందే..

-మరమ్మతులకు నోచుకోని గ్రామాల అంతర్గత రోడ్లు
-ఇబ్బందుల్లో రైతులు, వాహనదారులు
-విన్నవించినా ఫలితం శూన్యం
-గుంతలమయంగా ఉన్న వెనిగండ్ల-బంకాపురం రోడ్డు





**నిడమానూరు, జూన్ 10(ప్రజాజ్యోతి):** మండలంలోని గ్రామాల్లోని అంతర్గత లింక్ రహదారులన్నీ ఏళ్ల తరబడి గుంతలతో ధ్వంసమైపోయాయి. మరమ్మతులకోసం ఎదురుచూస్తున్న వాహనదారులు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. వెనిగండ్ల బంకాపురం బంకాపురం-ఆలీనగర్, ముప్పారం-గుంటిపల్లిరోడ్డు, మారుపాక-ఎర్రబెల్లి, నందికొండవారిగూడెం లక్ష్మీ పురం, వేంపాడు గగ్గినేపల్లివారి గూడెం, మార్లగడ్డ క్యాంపు-కుంటిగోర్లగూడెం, రాజన్న గ్రామాల నుంచి నిత్యం వందల పలు వాహనదారులు కుంటిగోర్లగూడెం వడ్డెరీగూడెం, తదితర గ్రామాలకు వెళ్లడానికి అనుకూలంగా రహదారి లేకపోవడంతో ఈ రహదారి బిటిరోడ్డు కావడంతో పాటు, కొన్ని చోట్ల కంకర తేలి ఉంది. రైతులు తమ ఎరువులను, పంట ఉత్పత్తులను తరలించడానికి ఈ రహదారులే మార్గాలు. ప్రభుత్వాలు గ్రామీణ రహదారులను బీటీ రహదారులుగా మార్చేందుకు రూ. కోట్లల్లో ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా మాటలకు ఇదే నిదర్శనంగా కనిపిస్తు న్నాయి. ఈ ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలు పలు మార్లు విన్నివించి వినతిపత్రాలు అందజేసినా ఫలితం దక్కలేదు. దీంతో రహదారులన్ని గుంతలతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల శిలాఫలకాలు ఎక్కిరిస్తున్నాయి. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్ధం రహదారులు మెరుగుపరచాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. ప్రభుత్వాలు స్పందించాలి కుంటిగొర్ల రామలింగం, కుంటిగొర్ల గూడెం రహదారులన్ని గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించి నిధులు మంజూరు చేయించి మెరుగుపర్చారు .అప్పటి నుంచి నేటికీ కనీసం రహదారులు మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. కనీసం ప్రజల ఇబ్బందులను నేరుగా తెలుసుకొని సమాచారం అందించినా ప్రభుత్వాలు స్పందించడంలేదని మండిపడ్డుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లడానికి, ట్రాక్టర్లు, ఎరువులు తరలించడానికి వర్షాకాలంలో త్రీవ ఇబ్బందులు పడుతున్నారు.-రోడ్లు మరమ్మతు చేయాలిః చల్లా శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మీ పురం ఏళ్ల తరబడి ఈ రహదారులన్ని రాళ్లల్లో,గుంతలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. రైతులు వర్షాకాలంలో పొలాలకు వెళ్లాలంటే రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు పడి ధ్వంసం అవుతున్నాయి. పూర్తిస్థాయిలో రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశాం. కానీ ఎవరూ కూడా పట్టించుకున్న వారు లేరు. ఇకనైనా లింక్ రహదారులు మెరుగు పరిచి వాహనదారులకు, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు భాగస్వామ్యం కావాలి




**పెన్ పహాడ్ మండలం జూన్ 10(ప్రజా జ్యోతి):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఎంఈఓ రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి బయట పిల్లలందరి బడిలో చేర్పించాలని, బాల కార్మికు లేని మండలం గా తీర్చిదిద్దాలని వారన్నారు. బాల రక్ష భవన్ సిబ్బంది షేక్ మీరా, శ్రీలక్ష్మి , ఎయిడ్ సంస్థ మండల కమిటీ కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న, బాలల హక్కులు చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు, స్కావెంజర్లకు అవగాహన కల్పించి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిషేధంలో అధికారులు పిల్లల తల్లిదండ్రులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వాములై నిర్మూలించాలని కోరారు అదేవిధంగా మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో శ్రీ కనకదుర్గ బ్రిక్స్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి, ఏఎస్ఐ రాములు, పి హెచ్ ఎన్ శశిరేఖ, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిఆర్పిఎఫ్ డివిజన్ కన్వీనర్ గజ్జల ధర్మారెడ్డి, సీఆర్పీలు నాగు, సైదయ్య, ఆశా కార్యకర్తలు కవిత, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో 12న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన

అధికారులు సంపూర్ణ సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు
పోచంపల్లిలో ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్



**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి)** ఈనెల 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ భూదాన్ పోచంపల్లి పర్యటనకు విచ్చేస్తున్నందున పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో వినోబా మందిరం, టూరిజం పార్క్లో వసతులు, చేనేత కార్మికుల గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. హ్యాండ్ లూం టెక్స్ టైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అధికారులను, అగ్నిమాపక పరికరాల సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, శానిటేషన్ చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాండ్లుమ్ అండ్ టెక్స్టైల్ జెడి వెంకటేశ్వర్ రావు ఇందుపతి ఆర్డిడి పద్మ జిల్లా ఏడి శ్రీనివాసరావు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు చేనేత నాయకులు పాల్గొన్నారు.

## అంగడిపేట గ్రామంలో బడి బాట కార్యక్రమం

మన ఊరు - మన బడి కార్యక్రమం
అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రామ్




**చండూరు జూన్ 10 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అంగడిపేట గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాల ను వినియోగించుకోవాలని ప్రతి ఇంటి కి డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను నమోదు చేయండి. వారి భవిత కు పునాది వేయండి అని అంగన్వాడీ టీచర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ ప్రసాద్, ఉపాధ్యాయులు మధు, బిక్షమయ్య, అంగన్వాడీ టీచర్లు శోభ, కమలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

**9 రిజర్వేషన్లు ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలు రాణించాలి**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ**



**చండూరు జూన్ 10 ( ప్రజా జ్యోతి):** తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న మాదిగ అన్నారు. చండూరు మండలం అంగడిపేట గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆకారపు ఏసురాం మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత మంద కృష్ణ మాదిగ గారికే దక్కుతుందని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9 రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు.కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా ఉన్నారని ఉన్నారు. కావున ఎం ఆర్ పి ఎస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు. అందులో భాగంగా జూలై 7 న ఎం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు. జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎం ఆర్ పి ఎస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.

# అయ్యా కలెక్టర్ గారూ...నిలువనీడ లేదు..

**ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించండి సారూ...!**

**సబ్ కలెక్టర్ కు విన్నవించుకున్న మహిళ**



**మిర్యాలగూడ రూరల్, జూన్ 10,( ప్రజాజ్యోతి ):** విధి వంచితురాలు ఆ మహిళ.. కడవరకు తోడుండాల్సిన భర్త అనారోగ్యంతో అర్థాంతరంగా తనువు చాలించాడు... పసిపిల్లల పోషణ కోసం పాత ఇనుము షాపులో కూలి పని చేస్తూ పిల్లలను చదివించుకుంటూ జీవితాన్ని భారంగా లాక్కొస్తుంది... వెంటాడిన విధి తుఫాను రూపంలో మరోసారి పంజా విరడం తో... నివాసముంటున్న ఇంటి పై రేకులు ఎగిరిపోయాయి... దీంతో ఆ పక్కనే చిన్న పాకలో కుటుంబం తలదాచుకుంటుంది... ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ... అధికారులు ఆమెకు ఇళ్ళు కేటాయించకపోగా.. ఆ వైపు కన్నెత్తి చూడలేదంటూ బోరుమంటూ మంగళవారం నేరుగా సబ్ కలెక్టర్కు తన గోడును విన్నవించుకొని ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలంటూ మొరపెట్టుకుంది. ఆ విధి వంచిత దళితరాలైన అన్న పూరి జయమ్మ. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లోని హరిజనవాడకు చెందిన జయమ్మ భర్త 17 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుండి ఇద్దరు పిల్లలను సాకేందుకు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో గత సంవత్సరం వచ్చిన తుఫాను ఇంటి పైకప్పు ఎగిరిపోవటంతో అదే మూలకు ఒక పక్కన చిన్న పైకప్పు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం ఆరుగా గ్యారెంటీ పథకాలు అమల్లో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ లబ్ధిదారుల లిస్టులో ఆమె పేరు లేకపోగా, అధికారులు కనీసం ఆ ఇంటి వైపు కన్నీటి చూడలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు వేరే ఆధరువు లేదని, భర్తను కోల్పోయిన ఒంటరి మహిళలని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించి తనని ఆదుకోవాలని సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. జయమ్మ కు ఇల్లు కేటాయించి ఆదుకోవాలి – సిపిఐ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు :- ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క నియమాల ప్రకారం ఒంటరి మహిళ, దళిత కులానికి చెందిన నిరుపేద మహిళ జయమ్మకు బే షరతుగా ఇందిరమ్మ ఇంటిని కేటాయించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**రామన్నపేట జూన్ 10 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ విచ్చేసినందుకు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ,మండల కాంగ్రెస్ నాయకులు వనం నరసింహ, కేశవ్ దాస్ వెంకటేశం, గొలుసుల ప్రసాద్, మహమ్మద్ రిజ్వాన్ ,మచ్చ గిరి, మొహమ్మద్ ఆరిఫ్ ,లవణం సాయి, కందుల శివ , నంగునూరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్



**గరిడేపల్లి,జూన్ 10(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామని మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రత్యేక అధికారులకు, మధ్యాహ్నా భోజన నిర్వాహక కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ (స్కావెంజర్స్)కు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పున:పారంభానికి ముందే మధ్యాహ్నా భోజనం మరియు పాఠశాలల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణనిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే మెరుగుగా పరిశుభ్రత పైన రుచికరమైన, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని,త్రాగునీటి నిర్వహణ, పాఠశాల ఆవరణ లో పరిశుభ్రత మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళకుండా చేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. సువర్ణ, డి.నాగమణి, టి.రవీందర్ రెడ్డి,రిసోర్స్ పర్సన్ జి.దయాకర్, ప్రధానోపాధ్యాయులు నర్సకుమారి నాగమణి, గోవిందు, రాజారావు, హైమావతి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, వీరస్వామి, పాఠశాలల వంట నిర్వాహకులు సైదమ్మ, నాగేంద్ర, రమాదేవి, శోభ, ఉమా, సునీత, స్కావెంజర్లు శ్రీనివాస్, త్రివేణి, అశోక్, రాములు, సునీత, సిఆర్పిలు రామకృష్ణ, అశోక్ కుమార్, రాములు, వెంకటేశ్వర్లు, మణి, నాగేంద్రమ్మ, అటెండర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదాతో కేసు నమోదు

**క్రాంతి కుమార్... ఎస్సై**

**తుంగతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి):** స్థానిక శాసనసభ్యులు మందుల సామేలుపై అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం లేకుండా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు .కేసు నమోదు అయినవారిలో గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన రంగయ్య గౌడ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి నాని, శాలిగౌరారం మండలానికి చెందిన శంకు యాదవ్ ,వేముల పండు ,తుంగతుర్తికి చెందిన ఎం డి మజీదు, తడుకమల్ల రవికుమార్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# దేశంలో రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతున్నది

**-సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం**



**హుజూర్ నగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** దేశంలో రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతున్నదనీ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు పహాల్గామ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ వైఫల్య కారణంగానే దాడి జరిగిందినేది స్పష్టంగా అర్థమవుతుంది పహాల్గామ ఉగ్రదాడి జరుగుతుందని ఇంటిలిజెంట్ ద్వారా ప్రభుత్వానికి ముందే తెలుసు దాడి జరుగుతుందని 26న నరేంద్ర మోడీ పర్యటన రద్దు చేసుకున్నారు. దాడి జరుగుతుందని తెలిసి కూడా పర్యాటకులను ఎందుకు అనుమతించారు. దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది. పాకిస్తాన్ తో జరిగిన దాడులలో జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సింధు జలాలను పాకిస్థాన్ కు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం అనేది ఉల్లంఘన కిందికి వస్తుంది. సింధు జలాల నీళ్లు పాకిస్థాన్లోని పంజాబ్ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి అనుకూలం. ఉల్లంఘించడం మంచి పద్ధతి కాదు. భారతదేశం ఆర్థిక వ్యవస్థలో ఐదు స్థానంలో ఉంటే మోడీ ప్రభుత్వం నాలుగో స్థానంలో ఉందని గొప్పలు చెప్పుకుంటుంది. వాస్తవ అభివృద్ధి చూడాలే కానీ తలసరి ఆదాయం చూడకూడదు అన్నారు. నియంతృత్వం మత ఘర్షణలు సృష్టించవద్దు. కాల్పుల విరమణ అనేది పాకిస్తానికి, భారతదేశానికి సంబంధించింది కానీ అమెరికా అధ్యక్షుడు ప్రకటన చేయడం ఏమిటని ప్రశ్నించారు.

భవిష్యత్తులో దేశ రక్షణ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో నియంతృత్వ పాలన జరుగుతుంది. కెసిఆర్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదు. సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీ. ఏది ఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీరు మారాలి. ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, షేక్ యాకూబ్, వి. సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం.శీను, రేపాకుల మురళీ, మాలోత్ బాలు నాయక్ లు పాల్గొన్నారు.

# బస్తీ దావఖాన ఆకస్మికంగా తనిఖీ

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 10(ప్రజాజ్యోతి):** వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని కుడకుడ బస్తీ దావఖానను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఓపి రిజిస్టర్,ఫార్మసి స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు. అక్కడే ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా,ల్యాబ్ టెక్నీషియన్ రేవతి,స్టాఫ్ నర్స్ రమాదేవి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పై అఖిలపక్షం మహాధర్నాను జయప్రదం చేయండి

**– సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ**




**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి)** ఐఅఖిలపక్షం ఆధ్వర్యంలో జూన్ 14న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పగడాల శివ మాట్లాడుతూ ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశంలో ఉన్న ఆదివాసులను, గిరిజనులను విచక్షణారహితంగా చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ పౌరులపై జరుపుతున్న రాక్షసకాండను తక్షణమే నిలిపివేయాలని, మధ్యభారతంలోని సాయుధ బలగాలను వెనక్కి తీసుకోవాలనే డిమాండ్లపై ఈ నెల 14న హైదరాబాద్ ఇందిరా పార్కులో అన్ని పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతగళ్ల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, బోదాసు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పంతో- సహకారం

**కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**



**గుండాల, జూన్ 10(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్. గుండాల బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లో భాగంగా 11ఏళ్లమోదీప్రభుత్వం -సంకల్పంతో సాకారం కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు .ఈ ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ సుపరిపాలన కేంద్రప్రభుత్వ పథకాలను, ఆపరేషన్ సింధూర్, ఉచిత బియ్యం, ఉచిత ఇండ్లు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల్లో బీజేపీ గెలుపుకై పాటుపడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం గుండాల మండలంలోని యువకులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన రొయ్యల ఉపేందర్, మాదురి శ్రీనివాస్ రెడ్డి ,వినోద్ రెడ్డి, సాయి యాదవ్ ,మహేందర్ చారి, అండెం నర్సిరెడ్డి , లను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, శ్రీకాంత్ , ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, మచ్చ వివాకర్ రెడ్డి, వేంపటి సురేష్, గంగాపురం రమేష్ , సోమయ్య ,యమగాని బాలయ్య, మండల కోశాధికారి పరమేశ్వరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగు నాయక్ కు ఘన సన్మానం



**సూర్యాపేట టౌన్,జూన్ 10(ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గుగులోతు నాగు నాయక్ ను మంగళవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధారావత్ వీరన్న నాయక్ లు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ నాయకులు,బంజారా ఉద్యోగ సంఘం నాయకులు పాతులోతు ధారాసింగ్ నాయక్,వివి నాయక్,అజయ్ నాయక్,మగ్తియ నాయక్,హుసేన్ నాయక్,సోమ్లా నాయక్,పూర్వ నాయక్,అమ్మ నాయక్,లాలు నాయక్,బాలు నాయక్,మహేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఈడ్పుగంటి



**హుజూర్ నగర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్ నగర్ నియోజకవర్గము బూరుగడ్డ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి సుబ్బారావు నియమితులయ్యారు. ఉత్తమ్ అనుచరుడిగా నియోజకవర్గంలో సుపరిచితుడైన ఆయన తన తండ్రి మాజీ సర్పంచ్ ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేశారు. బూరుగడ్డ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గా పనిచేశారు. ఈయన హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంఘాల్లో తనదైన ముద్ర వేశారు. నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గత ఎన్నికల్లో హుజూర్ నగర్ నియోజక వర్గ ఎలెక్షన్ ఇంచార్జి గా పనిచేశారు.తనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డికి అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తన విషయంలో రుజువయ్యింది అన్నారు. ఈ పదవికి తగు న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకం పట్ల నాయకులు యరగాని నాగన్న గౌడ్, అరుణకుమార్ దేశముఖ్ ,నిజాముద్దీన్ , దొంగరి వెంకటేశ్వర్లు, గూడెపు శ్రీనివాస్, దొంగరి సత్యనారాయణ, చక్కర వీరారెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలి

- డా.వి.నరేష్




**గరిడేపల్లి,జూన్ 10(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి.నరేష్ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో విలేజ్ హెల్త్ శాని టేషన్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకుంటూ మందులు వాడాలని,కాన్పులు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేయించుకోవాలని సూచించారు.పిల్లలకు సక్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి బోండాలు,పాత సీసాలు,పాత గాబులు లేకుండా చూసుకోవాలన్నారు. మురికినీటి నిల్వలు లేకుండా చూడాలని డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాల న్నారు.పోషకాహారం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ పాటించి సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్ అక్షయ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,పంచాయతీ సెక్రెటరీ రమ్య,ఏఎన్ఎం విజయ,ఫీల్డ్ అసిస్టెంట్,ఆశ కార్యకర్తలు భవాని గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో మధ్య అన్న భోజనం అందించాలి

శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్

**మిర్యాలగూడ, జూన్ 10,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి లావూరి బాలు కోరారు. 12 తారీకు నుండి పాఠశాలలు ప్రారంభం నేపథ్యంలో ముందస్తుగా మండల పరిధిలోని, ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు,పాఠశాలలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ బడిబాటలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచాలని , మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన పోషక పదార్థాలతో రుచిగా శు చిగా తయారుచేసి పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు అందించాలని కోరారు. బియ్యం పప్పు దినుసులు సురక్షిత ప్రదేశాలలో నిలువ ఉంచాలని నూనె, ఇతర వంట దినుసులు తాజాగా నాణ్యంగా ఉండే విధంగా చూడాలన్నారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ఆవరణలోమొక్కలు



నాటి వాటిని పరిరక్షించే బాధ్యత స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్ , కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్, సిద్ధికి , ఆర్పి వేణుధర్,మిస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాట

-ప్రైవేట్ స్కూల్ వద్దు అంగన్వాడీలు ముద్దు

-సిపిడిఓ వెంకటలక్ష్మి



**హుజూర్ నగర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ సిబ్బంది సిపిడిఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 11వ వార్డు హరిజనవాడ నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి చిన్నారులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, ముప్పైనెలలు నిండిన పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆటపాటలతో కూడిన చదువు భోజనం అన్ని వసతులు ఉంటాయని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.అంగన్వాడి కేంద్రంలో ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ వార్డ్ ఆఫీసర్ గోపి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ సంఘ బంధం సభ్యులు అంగన్వాడీ టీచర్స్ మీసాల నాగమణి ఆకుల రజని గోవర్ధని ఇట్టిమల్ల రేణుక అక్కమ్మ అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ వస్తుండని గోడ కూలగొట్టారు...

రెండేళ్లు దాటిన తిరిగి నిర్మించారా సారు..!

క్రీడాకారులు, వాకర్స్ నిరసన



**మిర్యాలగూడ,జూన్ 10, ( ప్రజాజ్యోతి ):-.** మిర్యాలగూడపట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులోని రాజీవ్ స్టేడియం (మైదానం) గోడ పునర్నించాలని మంగళవారం వాకర్స్, క్రీడాకారుల నిరసన వ్యక్తం చేశారు. మిర్యాల గూడ పట్టణంలో ఎన్ఎస్పి మైదానంలో గత ప్రభుత్వం లో అప్పటి సిఎం కెసిఆర్ ఎన్నికల సభ నిర్వహించారు ఆ సందర్భంగా సీఎం బందోబస్తులో భాగంగా మైదానం ప్రహరీ గోడను ఒకవైపు కొలగొట్టారు. నాటినుండి రెండు సంవత్సరాలైనా గాని ఆ గోడ నిర్మించక పోవడంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. క్రికెట్ ఆడే సమయంలో 4 గేట్ల నుండి వచ్చేపాదచారులు, వాహనదారులకు తగిలి ఇబ్బందికలుగుతున్నదన్నారు. గ్రౌండ్లో మూత్ర శాలలు లేవు, కనీస వసతులు లేవనీ క్రీడాకారులు పాదచారులు వివిధ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు దృష్టి పెట్టి గోడ నిర్మించి క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, సీనియర్ క్రీడాకారులు అతీఫ్, ఎస్.శ్రీనివాస్, తౌఫిక్, ఆరిఫ్, నజీర్, ఇర్ఫాన్, ఉదయ్, జానీ, సర్దార్ సింగ్, సుందర్ సింగ్, భగత్ సింగ్, దుర్గాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన ప్రశ్నించేందుకు దేనికైనా సిద్ధం

**రైతుల పక్షాన నిలబడితే అక్రమ కేసులు బనాయిఓస్తున్న ఎస్ఐ**


**నాంపల్లి,జూన్, 10 (ప్రజాజ్యోతి):**రైతులకు అన్యాయం జరుగుతున్న కోణంలో రైతుల పక్షాన ప్రశ్నించేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్తే నాంపల్లి ఎస్సై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శోభన్ బాబు అన్ని భూముల సెటిల్మెంట్లే చేస్తూ అమాయకులైన రైతులను అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలతో రైతుల కోరిక మేరకు రైతుల ఆవేదన ఎస్ఐకి వివరించేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లగా తనపై దురుసుగా ప్రవర్తించినట్లు అక్రమంగా కేసు బనాయించాలని అన్నారు. ఇలా ఎన్ని కేసులు బనాయించిన అన్యాయం జరుగుతున్న రైతుల సమస్యల పక్షాన నిలబడతానని, కేసులే కాదు జైలుకు పంపిన భయపడే ప్రసక్తే లేదని, ప్రశ్నించడం ఆపనని అన్నారు. తనపై దురుసుగా ప్రవర్తించిన ఎస్సై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని, న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.



## మానవత్వం చాటుకున్న

**షేక్ చాంద్**

**తెలంగాణ ఉద్యమకారుడు గాదె మధు(హోం గార్డ్) మృతి చాలా బాధాకరం**



**రామన్నపేట జూన్ 10 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన గాదె మధు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం అని షేక్ చాంద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు కెసిఆర్ తెలంగాణ జేఏసీ ఏ పిలుపు ఇచ్చిన గాదె మధు ముందుండి పోరాటం చేసేవారు వృత్తిరీత్య తాను హోంగార్డు విధులు నిర్వహిస్తున్న నాడు ఉన్న ఏపీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై ఉస్మానియా విద్యార్థులపై జరుగుతున్న లాటి చార్జీలను చూసి చలించిపోయి తనకు తెలంగాణ ముఖ్యమని ఉద్యోగస్తులతో రామన్నపేట నుంచి చర్లపల్లి వరకు అన్ని రకాల ఉద్యోగస్తులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి ప్రతి పోరాటం ముందుండి చేసేవారు అని అదేవిధంగా మానవత్వం చాటుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినారు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో గంగాపురం యాదయ్య ,ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ సిపిఐ జిల్లా నాయకులు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ.




**మునగాల జూన్ 10 (ప్రజాజ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన అంతని వెంకయ్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి మునగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము వీధరావు, ఎండి రషీద్, పంది జానీ, లంజపల్లి శ్రీనివాస్, చింతకాయల నాగరాజు, శెట్టి గిరి అంతయ్య కుటుంబానికి రెండు క్వింటాల బియ్యం మరియు నిత్యసర సరుకులను పంపిణీ చేశారు.

## చండూరులో గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చండూరు జూన్ 10 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చండూరు మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ల ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ డా. గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డా. గంగిడి మనోహర్ రెడ్డి నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ, పదవి ఉన్నా లేకపోయినా, ప్రజాసమస్యలపై కొట్లాడుతూ ఉంటారని, వారు ఆయురారోగ్యాలతో ఉండి, నిరంతరం ప్రజాక్షేత్రంలో కొనసాగాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు అన్నేపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, చిలుకూరి అశోక్, కళ్లెం సురేందర్ రెడ్డి, మాదగోని నాగార్జున, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్ ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి, కోమటి ఓంకారం, చెనగాని శేఖర్, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, తీరందాసు శ్రీను, దుస్స గణేశ్, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, నిమ్మల వెంకన్న, గన్నవరం నాగరాజు, బోయపల్లి కిరణ్, మండల నాయకులు నారపాక మహేందర్, ఇడికూడా మోహన్, జక్కలి సందీప్ యాదవ్, వర్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకుల కుటుంబాలకు అండగా నిలబడతాం.......

**మాజీ ఎంపీపీ ఆశా శ్రీకాంత్ రెడ్డి....**



**మోతె జూన్ 10(ప్రజాజ్యోతి):** మోతె కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలబడతామని మోతె మండల మాజీ ఎంపీపీ ఆశా శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూడలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య వీరు నాయక్ తండ్రి తావుర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా నిలబడడంతో పాటు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మాజీ జెడ్పిటిసి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సామా వెంకటరెడ్డి రెడ్డి, బొడ్డు సాలయ్య, పొడపంగి ఎలమంచి, గురిజాల వెంకన్న,కూడలి మాజీ సర్పంచ్ ఈసారం రామాచారి, మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొనుగోటి రవీందర్రావు, జలగం శ్రీనివాసరావు, ధర్మావత్ నాగులు, ధర్మావత్ వీర, మాజీ వార్డ్ నెంబర్ ఇస్రం రాంబాబు, కుషినేపల్లి ఉపేందర్, బొడ్డు గురు కృష్ణ, బానోతు రూములు, ధరావత్ కిషన్, ధర్మావత్ మల్సూర్, బానోత్ బద్రు తదితరులు పాల్గొన్నారు .

## గెజిటెడ్ ,నాన్ గెజిటెడ్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం.



**మునగాల జూన్ 10 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల నికి చెందిన ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికులకు మరియు శానిటేషన్ వర్కర్స్(గెజిటెడ్, నాన్ గెజిటెడ్ వర్కర్స్) కు ఒక రోజు శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పి ప్రధానోపాధ్యాయులు డి. రవికుమార్, రామ్మూర్తి మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు మరియు సీఆర్పీలు రాజేంద్రప్రసాద్ కోటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**మునగాల జూన్ 10 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ వాసవి సీనియర్ సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో ఇరుకుమల్ల రామకృష్ణ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి సీనియర్ సిటిజన్ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళం బ్రహ్మానందం, ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్ ,ఐపిసి వంగవీటి లోకేష్, జెడ్ సి వంగవీటి నాగరాజు, ఆర్సి బేలితే భరత్, ఆర్.ఎస్.బి సైదారావు, డిపిఓ బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# చేపపిల్లల పంపిణీపై కసరత్తు చేయని సర్కార్

యాదాద్రి

నైరుతి రుతుపవనాలు ముంచుకొస్తున్నా యి. జూన్‌లో భారీగా వర్షాలు కురిసే అవకా శం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈసారి వర్షాలు కురియగా నే చెరువుల్లో చేపపిల్లల పంపిణీ చేపట్టాలని మత్స్యకారులు సన్నద్ధమవుతున్నారు. అయి తే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు చేపల పంపిణీపై ఎటువంటి కార్యాచరణ లేదు. కనీసం టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభించకపోవడంతో సాగునీటి వనరులను నమ్ముకున్న మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ ఆలస్యంకానుంది. దీంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి మత్స్యకారుల కు ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లలను పంపి ణీ చేస్తోంది. గతేడాది రాష్ట్రంలో ప్రభుత్వం మా రడంతో ఈ పథకాన్ని నూతనంగా ఏర్పాటైన సర్కారు కొనసాగిస్తుందా? లేదా అన్నది సందిగ్ధ త వ్యక్తం కాగా గతంలో మాదిరే 100 శాతం సబ్సిడీపై చేపపిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.అయితే నిర్ణయం తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈసారి కూడా చేపల పంపిణీ ఆలస్యం కానుంది. సాధారణంగా మే నెలాఖరులోగా చేపపిల్లల పంపిణీ టెండర్ల ప్రక్రి య పూర్తి చేయాలి. కానీ ఇప్పటి వరకు ప్రభు త్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. జిల్లాలో మొత్తం 171మత్స్య పారిశ్రామిక సహకార సం ఘాలు, 15మహిళా మత్స్యపారిశ్రామిక సంఘా లు,ఒకటి మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో మొత్తం 10,345 మంది మత్స్యకారులు ఉన్నారు. వీరంతా చేపలు, రొయ్యలను విక్రయించి జీవనం సాగిస్తున్నారు. చేపపిల్లల పంపిణీలో ఇప్పటి వరకు ఏఒక్క ఏడాదిలోనూ సరైన సమయంలో పంపి ణీ చేయలేదు. ఈసారి ముందస్తుగా టెండర్లు పూర్తి చేస్తారని ఆశించినా, ఆ మేరకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడంలేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సరైన సమయంలో వదిలితేనే**

ప్రభుత్వం పంపిణీ చేసే చేపపిల్లలను సరైన సమయంలో చెరువుల్లో వదిలితేనే మత్స్యకారుల కు ప్రయోజనం ఉంటుంది. ఆలస్యమైన పక్షంలో చేపల ఎదుగుదల ఉండదని మత్స్యకారులు అంటున్నారు. చేప, రొయ్య పిల్లలను జూన్, జూలై నెలల్లో చెరువుల్లో పంపిణీ చేసిన పక్షంలో ఆరు నెలల్లోగా రెండు నుంచి మూడు కిలోల వరకు ఎదుగుదల ఉంటుంది. ఈ చేపలకే మార్కెట్‌లో ధర కూడా ఉంటుంది. అయితే ఆలస్యంగా చేపలు పంపిణీతో చేపలు ఒకటిన్నర కిలోలు కూడా ఎదగడం లేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపపిల్లల పంపిణీపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**చేపపిల్లల పంపిణీపై నివేదిక కోరని సర్కార్**

ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లల పంపిణీపై జిల్లాల వారీగా ప్రభుత్వం నివేదికలు కోరుతోంది. ఈ ఏడాది పంపిణీపై ఇప్పటి వరకు ఎలాంటి కసరత్తు చేయలేదు. జూన్‌లో టెండర్లు పూర్తయిన పక్షంలో చెరువుల్లో నీరు చేరగానే పిల్లలు పంపిణీ చేస్తే బాగుంటుందని మత్స్యకారులు కోరుతున్నారు. అయితే గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఆగస్టులో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వానాకాలంలోని వర్షాలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 17మండలాల్లోనూ ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. భారీవర్షాలు కురిసిన పక్షంలో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 803 చెరువులు ఉన్నాయి. జిల్లాయంత్రాంగం గుర్తించిన చెరువుల్లో ప్రతీ సంవత్సరం చేపపిల్లలను పంపిణీ చేస్తారు. గత ఏడాది జిల్లాలో దాదాపు 400 చెరువుల్లో చేపపిల్లలను వదిలేందుకు జిల్లా మత్స్యశాఖ చర్యలు తీసుకుంది. ఈసారి చెరువుల్లో చేరిన నీటి లభ్యత ఆధారంగా సీడ్‌ను పంపిణీ చేయనున్నారు.

**చేపపిల్లల టెండర్లు పూర్తికాలేదు :రాజారాం, జిల్లా మత్స్యశాఖ అధికారి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యకారులకు ఉచితంగా చేపల పిల్లల పంపిణీపై ప్రక్రియను చేపడుతున్నాం. ఇప్పటివరకు సీడ్ పంపిణీపై టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. టెండర్లు పూర్తికాగానే జిల్లాలోని మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం. వానాకాలంలో చెరువుల్లో నీటి నిల్వ ఆధారంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం.

## భూ తగాదా కేసులో ఒకరికి జైలు శిక్ష

:భూ తగాదా విషయంలో అన్నను గాయపరిచిన తమ్ముడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 10 వేలు రూపాయల జరిమాన విధిస్తూ మంగళవారం న్యాయమూర్తి అరుణ్ కుమార్ జేఎఫ్సీఎం మెట్ పల్లి తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మకూరు గ్రామానికి చెందిన మల్లయ్య కు ఐదుగురు కుమారులు ఆత్మకూరు గ్రామ శివారులో మల్లయ్య కు ఒక ఎకరం భూమి ఉండగా ఈ యొక్క భూమిని 5 గురు కొడుకులు సమానంగా పంచుకునే క్రమంలో చిన్న కొడుకు బీరయ్య వినకుండా గొడవలు సృష్టించేవాడు. ఈ క్రమంలో బీరయ్యకు సంబంధించిన 8 గుంటల భూమిని వదిలేసి మిగతా భూమిని ఆ యొక్క నలుగురు కుమారులు ఒక్కొక్కరు ఒక్కొక్క సంవత్సరం వ్యవసాయం చేసుకొని సాగారు. 31 ఆగస్టు 2019 రోజున బీరయ్య తన ట్రాక్టర్ తో మిగతావారు చేసుకుంటున్న పంటను చెరపడానికి ప్రయత్నించగా దీనికి అడ్డుగా వెళ్లిన తన అన్న అయిన ముత్తయ్య ను పార తో కొట్టగా అతని కుడి భుజంపై గాయం కావడం జరిగింది. ఇట్టి విషయం గురించి అతని రెండవ తమ్ముడు నడిపి మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ నిందితుడు అయిన బీరయ్య పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి అరుణ్ కుమార్,జేఎఫ్సీఎం మెట్ పల్లి నిందితుడు బీరయ్య (58) కి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేలు రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్షులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష పడటనికి కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ అదేవిధంగా పోలీస్ శాఖ తరపున ఇట్టి నేరపరిశోధన అధికారులు ఎస్.ఐ కిరణ్ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్,కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ సునీల్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## నేడు మెట్‌పల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్**

**మెట్ పల్లి :** మెట్ పల్లి లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక, రెండవ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ లోకల్ కోర్టును ఈ నెల 11న బుధవారం 33/11కేవీ ఉపకేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఏడిఈ మనోహర్ మాట్లాడుతూ లోకల్ కోర్టులో మెట్ పల్లి ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధి మెట్ పల్లి రూరల్, మెట్ పల్లి టౌన్ -1, మెట్ పల్లి టౌన్ -2 సెక్షన్ల కు చెందిన వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత పిర్యాదులు, సమస్యలు దాఖలు చేసుకొనే వీలు ఉందన్నారు. ఈ వేదికలో సిజిఆర్ఎఫ్-లోకల్ కోర్టు ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ, మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ అకౌంట్స్ కిషన్, నాల్గవ సభ్యుడు మరిపల్లి రాజగౌడ్ పాల్గొంటారన్నారు. లోకల్ కోర్టు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ మెట్ పల్లి ఏడిఈ దురిశెట్టి మనోహర్ సూచించారు.

## గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల అడ్మిషన్లు

**మార్గదర్శకాల విడుదలకు మంత్రి పొన్నం కు విజ్ఞప్తి**

**జగిత్యాల :** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు మంగళవారం హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెం. 205 ప్రకారం... ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు కోరారు.

## సాగర్ ఎడమకాల్వ మరమ్మతును పట్టించుకోని ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

నిధులు విడుదల చేయించుకున్నారు. కానీ.. అసలు కాల్వ మొదటి భాగం అయిన నల్లగొండ జిల్లా పరిధిలో మరమ్మతులకు మాత్రం నిధులు ఇవ్వలేదు. దీంతో నల్లగొండ జిల్లా పరిధిలో మెయిన్ కెనాల్‌తోపాటు మేజర్లు, మైనర్లు ఆనవాలు కోల్పోయే పరిస్థితి దాపురించింది. సాగర్ ఎడమకాల్వకు గతంలో చేపట్టిన ఆధునీకరణలో భాగంగా ఇరువైపులా 90శాతం మేర సీసీ లైనింగ్ చేశారు. కొన్నిచోట్ల వదిలేశారు. ఎడమకాల్వకు 14వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంది. కానీ, కట్టలు బలహీనంగా ఉండడంతో 11వేల క్యూసెక్కుల లోపు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ఎడమకాల్వ కింద మేజర్లు, మైనర్ల పరిధిలో కూడా ఇదే పరిస్థితి ఉంది. నల్లగొండ జిల్లా పరిధిలో ప్రధానంగా వజీరాబాద్, కిష్టాపురం, ముల్కలకాల్వ మేజర్ పరిధిలో కాల్వ కట్టలు బలహీనంగా ఉన్నాయి. సీసీ లైనింగ్ ఏర్పాటు చేయకపోవడంతో నీటి విడుదల కారణంగా కోతకు గురవుతున్నాయి. కాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయడంలేదు. దీంతో చివరి భూములకు ప్రతి సీజన్‌లో నీరందకుండా పోతోంది. ఈ సీజన్‌లో కూడా అదే పరిస్థితి దాపురించింది.

**సూర్యాపేట, ఖమ్మం జిల్లాల పరిధిలో నిధులు..**

? ఎడమకాల్వ పరిధిలోని నల్లగొండ మినహా సూర్యాపేట, ఖమ్మం జిల్లాలో ఉన్న కాల్వల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సూర్యాపేట జిల్లాలో కాల్వల అత్యవసర మరమ్మతుల కోసం రూ.1.26కోట్ల నిధులు కేటాయించారు. కాల్వలో ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగించి లైనింగ్ ఏర్పాటు చేసి దెబ్బతిన్న తూములకు, షట్టర్లకు మరమ్మతులు చేస్తున్నారు. పెన్‌పహాడ్ మండలం దోసపాడు వద్ద కాల్వ 74కి.మీ నుంచి నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం రంగుల వంతెన 133కి.మీ వరకు మరమ్మతు పనులు చేస్తున్నారు. ఆ పరిధిలోని 24 మేజర్ కాల్వలు, తూములకు పాత షట్టర్లను తొలగించి కొత్త షట్టర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఎడమకాల్వలో ముళ్ల కంప తొలగింపునకు నిధులు మంజూరయ్యాయి. వైరా, పాలేరు, లంకసాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన కాల్వలకు శాశ్వత మరమ్మతులు చేపడుతున్నారు. క్రాస్ రెగ్యులేటర్ షట్టర్ల మరమ్మతుకు టెండర్లు పూర్తి చేశారు. ఖమ్మం, కల్లూరు సర్కిల్‌లో 15 ఎత్తిపోతల మరమ్మతులకు 1.50కోట్లు మంజూరయ్యాయి. పాలేరు ప్రధాన కాల్వపై కొట్టుకపోయిన్ అండర్ టన్నెల్ మరమ్మతులకు రూ.14కోట్లు కేటాయించారు.